ప్రజాశక్తి
శనివారం 23 డిసెంబర్ 2023
5
శ్రీ సత్యసాయి

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- హిందూపురం

ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు కాకినాడలో జరిగే ఎస్‌ఎఫ్‌ఐ 24 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబావలి పిలుపునిచ్చారు. అ మహాసభలపై స్థానిక బిసి వసతి గృహం వద్ద విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్‌ఎఫ్‌ఐ అలుపెరగని పోరాటాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు జయచంద్ర, బాబా ఫక్రుద్దీన్, హేమంత్, శేషి కుమార్, నాగరాజు, రంగమాప్ప, వినయ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

అంగన్వాడీల ఆగ్రహజ్వాల..!

సమ్మె 11 DAY

హిందూపురంలో సిఐటియు నాయకులను అరెస్టు చేసి తీసుకెళ్తున్న ఆటోను అడ్డుకుంటున్న అంగన్‌వాడీలు

సమ్మెలో భాగంగా పెనుకొండ ప్రధాన రహదారిలో రాస్తారోకో చేస్తున్న అంగన్‌శాడీ కార్యకర్తలు, సిఐటియు నాయకులు

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె రోజురోజుకు మరింత ఉధృతం అవుతోంది. అంగన్‌వాడీలు సమ్మె శుక్రవారానికి 11వ రోజుకు చేరుకుంది. సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం అనుసరిస్తున్న మొండివైఖరిపై ఆగ్రహజ్వాలను వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ రాస్తారోకోలు చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై బైటాయించి నిరసనలు తెలిపారు. పోలీసులు వీరిని అడ్డుకోవడానికి ప్రయత్నించినా అంగన్‌వాడీలు ప్రతిఘటించారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ 11 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దుర్మార్గం అంటూ అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వార్త 6లో

ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరసన హోరు

సమ్మె 3 DAY

పుట్టపర్తి గణేష్ సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేసిన సమగ్ర శిక్షా ఉద్యోగులు

సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎస్ఎ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం 3వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ మొండి వైఖరిపై ఎస్ఎస్ఎ ఉద్యోగులు నిరసన హోరును కొనసాగిస్తున్నారు. శుక్రవారం ఉదయం పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం నుంచి గణేష్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. వీరికి పలు పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఎ ఉద్యోగులు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకుంటే నమ్మించి మోసం చేయడమే అవుతుందన్నారు.

వార్త 6లో

ఎన్నికలపై బాలయ్య దృష్టి..!

◆ టిడిపి నేతలతో అంతర్గత సమావేశాలు

◆ మంత్రి పెద్దిరెడ్డి పర్యటన నేపథ్యంలో ఆసక్తికరంగా మారిన బాలయ్య వ్యూహం

టిడిపి నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

ప్రజాశక్తి-చిలమత్తూరు

సార్వత్రిక ఎన్నికలపై హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. బాలకృష్ణ సాధారణంగా హిందూపురం నియోజకవర్గం పర్యటనకు వస్తే ఆ పార్టీ శ్రేణులు, మీడియాకు ముందస్తు సమాచారం అందుతుంది. తాజాగా శుక్రవారం నాడు ఆయన అకస్మికంగా నియోజకవర్గంకు వచ్చారు. చిలమత్తూరులోని ఓ ప్రయివేటు కేంద్రంలో నియోజకవర్గ నేతలతో పంచాయతీల వారీగా సమావేశాలు ఏర్పాటు చేశారు. దీంతో ఒక్కసారిగా నియోజకవర్గంలో రాజకీయ వేడి రాజుకుంది. కాగా చిలమత్తూరులో వైసిపి రాయలసీమ కన్వీనర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన మరో రెండురోజుల్లో ఉండనుంది. ఈ నేపథ్యంలో ముందస్తుగా బాలకృష్ణ టిడిపి నాయకులతో పంచాయతీల వారిగా సమీక్ష పెట్టడం ఎన్నికల ఎత్తుగడల్లో భాగంగానే తెలుస్తోంది. మంత్రి పెద్దిరెడ్డి పర్యటనలో వైసిపిలోకి టిడిపి నుంచి పెద్దఎత్తున వలసలు ఉంటాయని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ వారి పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, భవిష్యత్తుపై భరోసా కల్పించే చర్యలకు ఉపక్రమించారనే ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా టిడిపి నాయకులు తమ పార్టీలోకి వస్తారని వైసిపి భావిస్తుండగా వారి పార్టీకి చెందిన శెట్టిపల్లి పంచాయతీ నాయకుడు హనుమంతరెడ్డి టిడిపిలో చేరారు. ఇది ఒకింత వైసిపి గొంతులో వెలక్కాయపడినట్లు అయ్యింది. ఇక వైసిపిలోకి వెళ్లకుండా టిడిపి నేతలను ఆపడంలో బాలకృష్ణ సక్సెస్ అయ్యారా.. లేదా..? అన్నది పెద్దిరెడ్డి పర్యటన సందర్భంగా తేలనుంది. ఏదిఏమైనా బాలకృష్ణ సమీక్ష పేరిట అంతర్గత సమావేశం పెట్టడం, మీడియాను కూడా అనుమతించకపోవడం రాజకీయ వ్యూహంలో భాగమనే భావన రాజకీయ విశ్లేషకుల నుంచి వ్యక్తం అవుతోంది.

మళ్లీ కోవిడ్ భయం



◆ అప్రమత్తం అవుతున్న యంత్రాంగం ◆ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిపై దృష్టి

కోవిడ్ మహమ్మారి మరోమారు భయపెట్టేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలో నాలుగు కేసులు నమోదయిన నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తమవుతోంది. జిల్లాలోనూ అధికార యంత్రాంగం అప్రమత్తమవుతోంది. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చే వారిపై దృష్టి సారిస్తున్నారు. ప్రధానమైన ఆసుపత్రుల్లో ఇప్పటికే కోవిడ్ చికిత్సకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక ప్రాథమిక చికిత్స కేంద్రాలకు ర్యాపిడ్ టెస్టులకు అవసరమైన పరికరాలు ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతున్నాయి.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కోవిడ్ మొదటి, రెండు దశల్లో అనంతపురం జిల్లాలో పెద్దఎత్తున వ్యాప్తి చెందింది. రాష్ట్రంలోనే అత్యధిక కేసులు ఇక్కడ నమోదయ్యాయి. పెద్ద సంఖ్యలోనే మరణాలు సంభవించాయి. వెయ్యి మందికిపైగా కోవిడ్‌లో మృతి చెందారు. ఆ తరువాత క్రమంగా కోవిడ్ తగ్గుతూ నియంత్రణలోకి వచ్చింది. ప్రజలు ఈ పాత జ్ఞాపకాల నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతూ వచ్చారు. కోవిడ్ లేదనుకుని సాధారణ స్థితికి వస్తున్న సమయంలో మరోమారు కేసులు పెరుగుతున్నాయన్న సమాచారం అందటంతో అందరిలోనూ ఆందోళన నెలకొంది. దీంతో అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వం అప్రమత్తం చేస్తోంది. జిల్లా ప్రధాన ఆసుపత్రుల్లో ఇప్పటికే ర్యాపిడ్ టెస్టింగ్ పరికరాలు ఏర్పాటు చేసియున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇంకా చేరలేదు. త్వరలోనే అక్కడ కూడా వీటి ఏర్పాట్లు చేయనున్నట్టు అధికారులు చెబుతున్నారు.

అమ్మో కోవిడ్...

కోవిడ్ అంటనే జనాల్లో వణుకు పుడుతుంది. రోగాల బారినపడి ఎవరి ప్రాణాలకు ముప్పు ఉందోన్న భయం ఒకవైపు ఉండగా... లాక్‌డౌన్ భయాలు మరోవైపు వెంటాడుతున్నాయి. ఎందుకంటే 2020 సంవత్సరంలో మార్చి నెలలోనే కోవిడ్ మొదలవడంతో లాక్‌డౌన్ విధించారు. ఆ తరువాత ఏప్రిల్ నుంచి జిల్లాలో కేసులు నమోదవడం ప్రారంభమైంది. మొదట్లో హిందూపురంలో తొలి కేసు నమోదయింది. ఆ తరువాత క్రమక్రమంగా విస్తరించి ఉమ్మడి అనంతపురం జిల్లాలో తారా స్థాయికి కేసుల తీవ్ర వెళ్లింది. ఒకానొక దశలో ఆసుపత్రుల్లో పడకలు కూడా లభించని పరిస్థితి నెలకొంది. ఆ తరువాత 2021 ఆఖరు నాటికి రెండో దశ కూడా నియంత్రణలోకి వచ్చి కేసులు సాధారణ స్థితికి వచ్చాయి. ఆ తరువాత నుంచి నియంత్రణలో ఉన్నాయి. కేసులు కూడా నమోదవకపోవడంతో ఇంక కోవిడ్ లేదనుకుని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పుడు మరోమారు కేసులు నమోదవుతున్నాయన్న భయం అందరినీ వెంటాడుతోంది. లాక్‌డౌన్, కోవిడ్ మహమ్మారి భయాలు అందరినీ వెంటాడుతున్నాయి.

'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 26 నుంచి జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాల నిర్వహణపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక మానసిక దఢత్వం పెంపొందించుకోవచ్చునని అన్నారు. ప్రతి సచివాలయాల పరిధిలో ఐదు క్రీడా శాఖలలో రెండు టీములను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని మైదానాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా స్థానిక సర్పంచులు ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకొని సమిష్టిగా విజయవంతం చేయాలని జెసి కోరారు.

విడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అధికారులు

ప్రశ్నించిన ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణం

ప్రజాశక్తి-హిందూపురం

పార్లమెంటులోకి దుండగులు చొరబడిన ఘటనపై ప్రశ్నించిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను పెద్ద సంఖ్యలో సస్పెండ్ చేయడం దారుణమని పిసిసి ఉపాధ్యక్షులు కెటి శ్రీధర్ అన్నారు. ఎంపీల సస్పెండ్‌ను నిరసిస్తూ 'ఇండియా' ఫోరం దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, సద్భావన్ సర్కిల్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సేవ్ డెమొక్రసీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, డిసిసి అధ్యక్షులు సుధాకర్, బాలాజీ మనోహర్, సమీవుల్లా, అమానుల్లా, జమీల్, ఫయాజ్, మహబూబ్ భాష, దాసన్న, మూడు మండలాల అధ్యక్షులు బాబు, గంగాధరప్ప, నరసింహప్ప, నాయకులు సంజీవప్ప, సద్రుల్లా, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

జాతీయ రహదారులతో జిల్లా అభివృద్ధి

జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లా అభివృద్ధిలో జాతీయ రహదారుల నిర్మాణం ఎంతో కీలకం అని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు, రైల్వేలైన్‌కు సంబంధించి భూ సేకరణపై సంబంధిత అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని జెసి కోర్టు హాలు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ భరత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణం అవుతున్న మూడు జాతీయ రహదారుల కోసం అధికారులు 2390 ఎకరాలను ఎలాంటి సమస్య రాకుండా సేకరించడం అభినంద నీయం అన్నారు. ఇందుకోసం రైతులు, ప్రజలు బాగా సహకరించారన్నారు. రహదారులు వస్తే పట్టణాలకు రాకపోకులు బాగా పెరుగుతా యన్నారు. జిల్లా అభివద్ధిలో జాతీయ రహదారులు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూమి లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పుట్టపర్తి డివిజన్ పరిధిలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం మంజూరు నివేదికలు రూపొందించాలని పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖను ఆదేశించారు. ఎన్‌హెచ్-42 ముదిగుబ్బ పరిధిలోని సానిపల్లి రోడ్డు నందు భూ సేకరణకు సంబంధించిన ధర్మవరం ఆర్డీవో స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. ఇందులో ఎలాంటి సమస్యలున్న తన దష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ, కదిరి ఆర్డీవో వంశీకష్ణారెడ్డి, ధర్మవరం ఆర్డీవో రమేష్ రెడ్డి, నేషనల్ హైవే ఈఈ మధుసూదన రావు, డిఈలు గిడ్డయ్య, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ ఆనంద్, భాషా తదితరులు పాల్గొన్నారు.

కూలి చెల్లింపుల్లో నిర్లక్ష్య ధోరణి వీడాలి : సిఐటియు

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

సివిల్ సప్లై హమాలీలకు గత రెండు నెలలుగా డీలర్ల నుంచి వస్తున్న దిగుమతులకు సంబంధించిన కూలి చెల్లింపులో నిర్లక్ష్య ధోరణి జరుగుతోందని ఈవిషయంలో నిర్లక్ష్య ధోరణిని వీడాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్. వెంకటేష్ డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ డిపో నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీతో వెళ్లి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సివిల్ సప్లయ్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని 12 స్టాక్ పాయింట్లలో 200 మంది హమాలీలు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. గతంలో అన్లోడింగ్ చేసినప్పుడు డీలర్లు నేరుగా కూలీలు చెల్లించేవారని ఈ విధానాన్ని ప్రభుత్వం మార్పు చేసిందని అన్నారు. ఈ మార్పు చేసినప్పటి నుంచి కాంట్రాక్టర్లే కూలీలు చెల్లించాల్సి ఉండగా చాలా స్టాక్ పాయింట్లకు కాంట్రాక్టర్లు లేరని అన్నారు. స్టాకిస్టుల ద్వారానే నిర్వహణ జరుగుతోందని కూలి విషయం తమకు సంబందం లేదని వారు చెబుతున్నారని అన్నారు. ఈ సంగతి తేలక పోవడంతో నిత్యం కష్టపడి పనిచేసిన హలీలకు కూలి రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ఇప్పటిదాకా జిల్లాలోని 12 స్టాక్ పాయింట్లలో దాదాపు 80 మంది హమాలీలకు పిఎఫ్ లో పేరు నమోదు కాలేదని ఇప్పటికే ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హమాలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగరాజు, అధ్యక్షులు నేలకోటప్ప, కోశాధికారి రామదాసు, ఉపాధ్యక్షులు చొక్కలింగం, సూరి, శ్రీరాములు, కార్యదర్శులు శివ, ఓబులేసు, గంగాధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో యువత భవిత నిర్వీర్యం

ప్రజాశక్తి - పెనుకొండ

యువత భవిష్యత్తును సీఎం జగన్ మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ యువగళం ముగింపు సభతో వైసిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. జగన్ ఓటమి ఖాయమని అందుకు యువగళం సభే నిదర్శనమని జోస్యం చెప్పారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాగే చెరువు సర్పంచి నరసింహులు, త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, వాసుదేవరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలో ప్రభుత్వ కళాశాలలు లేక విద్య వ్యాపారంగా మారిందనివెంటనే ప్రభుత్వ కళాశాలలను ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబావలి, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి డిమెండ్ చేశారు. శుక్రవారం వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసి డిప్యూటి తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వామ పక్ష విద్యార్థి సంఘాల నాయకులు జయచంద్ర, నరసింహ మూర్తి, దేవరాజ్, బాబా ఫక్రుద్దీన్, హేమంత్, భరత్, పవన్, నాగరాజు, రోహిత్, వినయ్, శేషికుమార్, సుభాష్, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం

ప్రజాశక్తి-సోమందేపల్లి

పేద కుటుంబంలో జన్మించిన ఓ యువతి ఎస్ఐ పరీక్షా ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించి ఉద్యోగానికి ఎంపికైంది. మండల పరిధిలోని నల్లగొండ రాయన పల్లి గ్రామానికి చెందిన ఫాస్టర్ పరమేశ్వర్‌చ సుశీల దంపతుల మూడవ కుమార్తె పి. ప్రైసీ ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైంది. పరమేశ్వర్ సుశీల దంపతులకు ఐదుగురు కుమార్తెలు. ఎంతో పేదరికం ఉన్నా కూడా అందరిని ఉన్నత చదువులు చదివించారు అందులో రెండవ అమ్మాయి గ్లోరీ అనంతపురం నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తోంది. ఆమెను ఆదర్శంగా తీసుకున్న మూడవ అమ్మాయి ప్రైసీ ఎటువంటి శిక్షణా తీసుకోకుండా కేవలం తన అక్క గ్లోరీ సూచనలతోనే చదివి ఎస్ఐ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు సాధించి ఉద్యోగాన్ని సంపాదించింది. నాలుగవ అమ్మాయి ఎస్వీ యూనివర్సిటీలో లా చేస్తుండగా ఐదవ అమ్మాయి డిగ్రీ చదువుతోంది. ప్రేసీ ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు, కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్ఐ పోస్టుకు ఎంపికైన ప్రైసీ

అంగన్వాడీల ఆగ్రహ జ్వాల

చిలమత్తూరులో గోవిందా.. అంటూ దండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు, నాయకులు

ప్రజాశక్తి - పెనుకొండ

తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో రోడ్డెక్కారు. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న రాస్తారోకోను భగ్నం చేయడానికి పోలీసులు ప్రయత్నించారు. సిఐటియు నాయకులను,అంగన్వాడీలను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించగా అడ్డుకున్నారు. ఈసందర్భంగా పోలీసులకు, అంగన్వాడీలకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ సందర్భంగా నాయకులు, అంగన్వాడీలను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు గత 11రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించేంతవరకు అంగన్వాడీల పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబావాలి , తిప్పన్న, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష ,కార్యదర్శులు జయమ్మ, బావమ్మ,, మాబున్నీసా, వరలక్ష్మి, సావిత్రమ్మ, పార్వతమ్మ, వెంకటరత్నం, శ్యామల గౌరీ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం గత 11 రోజులుగా చేపట్టిన నిరవధిక సమ్మె విశ్వరూపం దాల్చింది. శుక్రవారం హిందూపురం పట్టణంలో సద్భావన్ సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు సిఐటియు నాయకులు, అంగన్వాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్‌లో రోడ్డుపై బైటాయించారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి, నాయకులను అరెస్టు చేయడానికి యత్నించారు. చివరకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణతో సిఐటియు నాయకులు రామును అరెస్టు చేసి ఆటోలో స్టేషన్‌కు తరలించడానికి ప్రయత్నం చేశారు. ఆ ఆటోను అంగన్వాడీలు కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. సుమారు 10 నిమిషాల పాటు అంబేద్కర్ సర్కిల్ రణరంగంగా మారింది. చివరకు అరెస్టు చేసిన నాయకులను ఆటోలో నుంచి పోలీసులు దించారు. దీంతో అంగన్వాడీలు శాంతించారు. అనంతరం అంగన్వాడీలు, నాయకులు అక్కడి నుంచి సమ్మె శిబిరం వరకు ర్యాలీగా వెళ్లి, సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు, అంగన్వాడీలు వినూత్న నిరసన చేపట్టారు. 'యాపు మీద యాపు పెట్టి బిపిలు తెప్పించావు.. ఒక్క చాన్స్ అంటు ఓటు వేస్తే...మా మీదా జాలీ లేకుండా చేశావు..కాంట్రాక్టు లేకుండా అందరిని పర్మినెంట్ అన్నావు.. మా సమస్యలు విని...నేనున్నా అని...నట్టేట ముంచావు.. అంటు కోలాట నృత్యం చేస్తు నిరసన తెలిపారు. మంత్రి ఉషశ్రీ చేసిన విమర్శలపై ఆగ్రహం వ్యక్తం చేవారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సుబ్బిరెడ్డి, సిద్దారెడ్డి, కెవిపిఎస్ రమణ, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లావణ్య, యూనియన్ నాయకులు శైలజ, వరలక్ష్మి, శోభ, శిరీషా, నాగమ్మ,జ్యోతమ్మతో పాటు పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

చిలమత్తూరు : చిలమత్తూరు మండల కేంద్రం అంగన్వాడీల గోవింద నామస్మరణతో మార్మోగింది. 11వ రోజు సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్లో రోడ్డుపై చెవిలో పూలు పెట్టుకొని రాస్తారోకో చేశారు. 'ముఖ్యమంత్రి జీతాలు పెంచుతామన్నారు..! గోవిందా.. రిటైర్మెంట్ బెన్ఫిట్ ఇస్తానన్నారు..! గోవిందా..! పీఎఫ్, ఈఎస్ఐ ఇస్తామన్నారు...! గోవిందా..! అందుకే వచ్చే ఎన్నికల్లో మీ ప్రభుత్వం గోవిందా గోవిందా' అంటూ నినాదాలు చేశారు. రాస్తారోకో సందర్భంగా ఈ నినాదాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభరాణి రామతులసి, పద్మావతి, జయమ్మ, వనజ, సునిత మాలిన ఈశ్వరమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు

గుడిబండ : అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా అంగన్వాడీలు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి మహాదేవమ్మ, కోశాధికారి లక్ష్మీదేవి, మండలంలోని అంగన్వాడీలు పాల్గొన్నారు.

అమరాపురం : సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తల సమ్మె కొనసాగింది. ఈసందర్భంగా శుక్రవారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు గుమ్మన్న ,హనుమంతరాయ, విశ్వ, మస్తాన్, చంద్రప్ప తదితరులు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహబూబ్ ఖాన్, యూనియన్ లీడర్లు నాగవేణి, అనసూయమ్మ, మంజుల, చంద్రకళ, నాగరత్నమ్మ, సారక్క తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 11వ రోజు కొనసాగింది. శుక్రవారం కదిరి పట్టణంలో ఆర్ అండ్ బి బంగ్లా నుండి ర్యాలీగా వెళ్లి కాలేజీ సర్కిల్లో రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నీసా, చంద్రకళ, సుశీల, సుజాత, ప్రమీల, లక్ష్మీదేవి, సిఐటియు నాయకులు జిఎల్. నరసింహులు, బాబ్జాన్, జగన్, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా 1గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐటియు నాయకులు అయుబ్ ఖాన్, ఆదినారాయణ, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు సీనియర్ నాయకులు ఎస్‌హెచ్. బాషా, షేక్షావలి, వెంకటస్వామి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

బత్తలపల్లి : మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు నాలుగు రోడ్ల కూడలిలో రాసారో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా సిఐటియు శ్రావిక మహిళా కన్వీనర్ దిల్షాద్ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు వాసంతి, ప్రధాన కార్యదర్శి రజియా, సెంటర్ లీడర్లు వసంత, రజిత, పుష్పలత, శివమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

నల్లచెరువు : తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రామకృష్ణ, రైతుసంఘం శ్రీరాములు, వ్యకాసం రమేష్, అంగన్వాడీ సంఘం నాయకులు సరస్వతి, పద్మావతి, వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు ప్రభుత్వ తీరును నిరసిస్తూ శుక్రవారం భిక్షాటన చేశారు. అనంతరం కదిరి హిందూపురం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు కుల్లాయప్ప, శ్రీరాములు అంగన్వాడీ యూనియన్ నాయకులు మణిమాల, రంగమ్మ, ఆశీర్వాదమ్మ, ఆదిలక్ష్మి సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: :రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యల్ని పరిష్కారం చేసేంతవరకు సమ్మె విరమించుకోమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ తెగేసి చెప్పారు. అంగన్వాడీల కార్యకర్తల నిరవధిక సమ్మెలో భాగంగా 11వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు చర్చలకు ఆహ్వానిస్తూ రెండోవైపు ప్రభుత్వ అధికారులే అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే 25 నుండి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బ్యాళ్ల అంజి, పుట్టపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు సుజాత, కార్యదర్శి నాగమణి, కోశాధికారి మంజుల, భగవతితో పాటు మూడు మండలాల సెక్టర్ల లీడర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

సోమందేపల్లి : అంగన్వాడీలు 11వ రోజు సమ్మెలో భాగంగా స్థానిక వైయస్సార్ సర్కిల్లో గల జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సమ్మెలో వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దన్న, ఐద్వా జిల్లా కార్యదర్శి గౌతమి, సిపిఎం నాయకులు రంగప్ప, గంగరాజు, మాబూ, రామకృష్ణ, నాగరాజు, చేనేత కార్మిక సంఘం నాయకులు నారాయణస్వామి, కుమ్మర కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : మండలం లోని అంగన్వాడీలు ప్రధాన రహదారిపై బైటాయించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండలంలోని అంగన్వాడీలు జాతీయ రహదారిపై రాస్తారోకు చేశారు. వీరికి సిపిఎం, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిపిఎం సిఐటియు నాయకులు బాబు, వెంకటేష్, పోతలయ్య, లక్ష్మీనారాయణ, రహంతుల్లా, చాంద్‌బాషా, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు రజియా, అంగన్వాడీలు ఇందుమతి తదితరులు పాల్గొన్నారు

సోమందేపల్లిలో రాస్తారోకో

కదిరిలో రాస్తారోకో

ముదిగుబ్బలో రాస్తారోకో

మడకశిలో 11 సంఖ్య ఆకారంలో అంగన్వాడీల నిరసన

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మడకశిర : ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని డిపో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరియన్న, జయసింహ, పురుషోత్తం, పరమేష్, రాము, పాపన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కదిరి టౌన్ : కదిరి పట్టణం గట్లు వద్ద గల కేజీబీవీ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన న స్టడీ మెటీరియల్ ఉపాధ్యాయుని అనిత ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఇఒ చెన్నకృష్ణ, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి శ్రీనివాసులు చేతుల మీదుగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఒ లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మడకశిర : మండల పరిధిలోని గౌడనహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష పుస్తకాలను అందజేశారు. ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహమూర్తి, లక్ష్మీనారాయణరావు, నరసింహమూర్తి, యర్రమల నరసింహ మూర్తి, కవిత, ఫమీద, అరుణ, శివయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య చర్యలు

కదిరి టౌన్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న దరుల్ ఉలం మదరసా పరిసరప్రాంతంలో పారిశుధ్య చర్యలు చేపట్టారు. అ ప్రాంతం అధ్వానంగా ఉండటంతో శుభ్రం చేయిస్తానని బత్తల వెంకటరమణ మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జెసిబి సాయంతో పరిసరాలను శుభ్రం చేయించారు.

కందికుంటకు సన్మానం

కదిరి టౌన్ : గత వారం వైసీపీ నుండి టీడీపీ లో చేరిన వారు శుక్రవారం కదిరి పట్టణంలో టీడీపీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తలుపుల శంకర్, నల్లచెరువు శంకర, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి
O.S.NO:97/2017

Between:
కంచి వెంకటలక్ష్మి మరియు ఇతరులు ...వాదులు
మరియు
రాతర లక్ష్మినరసమ్మ మరియు ఇతరులు ...ప్రతివాదులు

19 మరియు 20 లకు కోర్టు సమన్లు
19:ఇరికె పద్మజ W/o లేట్ ఇరికె నరసింహులు, వయస్సు 42 సం||లు,
20:ఇరికె నవ్యా D/o లేట్ ఇరికె నరసింహులు, అల్లాపల్లి, గౌరాపురం పోస్టు, ఓబులదేవర చెరువు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. అను మీ పైన
ఇందుమూలముగా మీకు తెలియజేయడము ఏమనగా వాదులు అయిన కంచి వెంకటలక్ష్మి మరియు ఇతరులు పై కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. కావున ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 28/12/2023 వ తేదిన వాయిదా వేసినారు. కావున పై కోర్టు నందు 28/12/2023 తేది ఉదయం 10:30 గం||లకు మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు అని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:28/12/2023
స్థలం:కదిరి
కె.ఎస్.ప్రభాకర్ రెడ్డి, బి.కామ్., ఎల్.ఎల్.బి., వాదితరుపు వకీలు, కదిరి. సెల్:9440284836

కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు ప్రణాళికలు

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జేసీ

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు స్థల సేకరణతో పాటు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం స్థానిక కలెక్టరేట్‌లోనిమినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రతినెల మూడవ శుక్రవారం క్రమం తప్పకుండా నిర్వహించే ఈ సమావేశంలో అజెండా మేరకు అంశాలకు సంబంధించి నిర్ణయించిన తీర్మానాలను ఆయా శాఖల ద్వారా నివేదికలను ప్రభుత్వానికి సమర్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల పథకాలను సక్రమంగా రైతులకు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూడాలని, జగనన్న పాలవెల్లువ పథకం విశిష్టతను పాడి రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ ద్వారా వివిధ పథకాలను గ్రామాలలోని రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నామని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా జిల్లాలో 32 మండలాలకు గాను ప్రభుత్వం కేవలం 21 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందని మిగిలిన 11 మండలాలు కూడా కరువు మండలాలుగా ప్రకటించే విధంగా గత నెలలో జరిగిన సమావేశంలో తీర్మానించడం జరిగిందని చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు రైతులకు చేరువ అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటలు, చిరుధాన్యాల సాగుకు విస్తృత అవకాశం కల్పించాలని ఇందుకోసం రైతులకు ప్రభుత్వం ద్వారా ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఎపిఎంఐపి పీడీ సుదర్శన్, పట్టు పరిశ్రమల శాఖ జేడీ పద్మమ్మ, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ శుభదాస్, మైనర్ ఇరిగేషన్ ఈఈ గంగాధర్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కదిరి వ్యవసాయ శాఖ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరసనహోరు..!

3వ రోజు కొనసాగిన సమ్మె
పుట్టపర్తిలో మానవహారం

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులు నిరసన హోరును కొనసాగిస్తున్నారు. సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో ఉద్యోగులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. శుక్రవారం నాడు సమ్మె మూడో రోజు సందర్భంగా పుట్టపర్తి గణేష్ కూడలిలో మానవహారం నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఉద్యోగులు సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా ఎస్-ఎస్ఎ ఉద్యోగులకు పలు హామీలను ఇచ్చారన్నారు. వాటిని పరిష్కరించకుండా నాలుగున్నరేళ్లు గడిపేశారన్నారు. సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. అందరికీ మినిమం ఆఫ్ టైం స్కేల్, హెచ్ఆర్ఏలు, డీఏలు అమలు చేసి, వేతనాలు పెంచాలన్నారు. ప్రస్తుతం ఉన్న పార్ట్‌టైం విధానాన్ని రద్దు చేసి, ఫుల్ టైం కాంట్రాక్టు విధానాన్ని అమలు చేసి వేతనాలు పెంచాలన్నారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్టు పద్దతిలోకి మార్చి మినియం ఆఫ్ టైంస్కేల్ అమలు చేయాలని కోరారు. రూ.10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రాట్యుటీ ఇవ్వాలన్నారు. సామజిక భద్రత పథకాలు ఈపీఎఫ్, ఈఎస్ఐను వర్తింపజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సమ్మెకు సిఐటియుతో పాటు, జనసేన నాయకులు అబ్దుల్, రాము, సిపిఐ నాయకులు అంజి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న, ముకుంద, రవి, శ్రీనివాసరావు, స్రవంతి, వెంకటరమణ పాల్గొన్నారు.

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

సమస్యల పరిష్కారం కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మద్దతు తెలిపారు. శుక్రవారం నాడు దీక్షా శిబిరం వద్దకు వచ్చి ఆయన వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఉద్యోగులు అందరికీ 1వ తేదీనే వేతనాలు ఇవ్వాలన్నారు. అనంతరం ఎస్ఎస్ఎ ఉద్యోగులు సమస్యలపై పల్లెకు వినతిపత్రం అందజేశారు.

పెన్షనర్లు జీవిత ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు అందరూ 2024 సంవత్సరానికి సంబంధించి తమ జీవిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని జిల్లా ట్రెజరీ అధికారి నాగ మల్లిక కోరారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చే ఏడాది 2024 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 29 లోగా తమ సమీపంలోని ఉప ఖజానా కార్యాలయంలో గాని, మీసేవ ద్వారా గాని, ఆన్ లైన్ పద్ధతిలో జీవన్ ప్రమాన్ పోర్టల్ ద్వారా ఈ పత్రాలను సమర్పించాలని సూచించారు. తపాల బ్యాంకు శాఖ వారు కూడా రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లను ఉద్దేశించి నామ మాత్రపు రుసుములతో తపాలా కార్యాలయం, లేదా ఇంటి వద్దకే వచ్చి జీవిత ధ్రువీకరణ పత్రాలను స్వీకరించే సేవలను ప్రారంభించారన్నారు. పెన్షనర్లు గమనించి తపాలా శాఖ సేవలను కూడా వినియోగించుకోవాలని ఆమె కోరారు.

విగ్రహావిష్కరణకు విరాళం

ప్రజాశక్తి-హిందూపురం

పరగి మండలం కాలువపల్లి వద్ద చేపట్టనున్న వాల్మీకి విగ్రహావిష్కరణకు వైసిపి బి బ్లాక్ కన్వీనర్ వాటర్ నరేష్ విరాళం అందజేశారు. నిర్వాహకుల అభ్యర్థన మేరకు నరేష్ శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు రంగనాథప్ప, డి సంజీవప్ప, బి సంజీవప్ప, నగేష్, సజ్జరాయప్ప, అనిల్, ఆనందు, నరసింహప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

కొత్తచెరువు : ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ స్వాతి కోరారు. మొబైల్ వాహనం ద్వారా కొత్త చెరువులోనే దర్గా ప్రాంతంలో ఈవీఎంలు ఏర్పాటు చేసి ఓటు ఎలా వేయాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వేణుగోపాల్ ,చెన్నయ్య, కాటమయ్య, శ్రీనివాసులు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

పాంచజన్యలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ హై స్కూల్‌లో ముందస్తు క్రిస్‌మస్ వేడుకలను శుక్రవారం ఆ పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు కేక్‌కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ నందకుమార్, అకాడమిక్ అడ్మినిస్ట్రేటివ్‌లు స్మిత, నందిత, హెచ్‌ఎం గాయిత్రి, ఎఒ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్‌ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠశాలలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నేరాలు ఘోరాలు

విద్యుత్‌షాక్ తో యువకుడు మృతి

రొద్దం : మండలంలోని రోప్పాలా గ్రామానికి చెందిన యువకుడు గురువారం విద్యుత్‌షాక్‌తో మృతిచెందాడు. గ్రామానికి చెందిన జయంత్(18) తన తల్లితో కలసి ఇంటిపైకి ఇనుపకడ్డీలను వేస్తున్న సమయంలో ఇంటి ముందర ఉన్న విద్యుత్ లైన్‌కు ఇనుపకడ్డీలు తగిలాయి. ఆసమయంలో కడ్డీ పట్టుకుని ఉన్న జయంత్ విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వలిబాషా, ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాస్ మూర్తి సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. పెనుగొండ మాజీ ఎమ్మెల్యే పార్థసారథి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

వేరుశనగ మిషన్ కిందపడి చిన్నారి దుర్మరణం

ముదిగుబ్బ : పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెంచుగారిపల్లెలో శుక్రవారం సాయంత్రం వేరుశనగ మిషన్ క్రిందపడి నిశాంత్ నాయక్ (3) అనే చిన్నారి మృతిచెందినటుల పట్నం పోలీసుస్టేషన్ జమేదార్ సుధాకర్ తెలిపారు. గ్రామానికి చెందిన రమణా నాయక్ కుమారుడు నిశాంత్ ఆడుకుంటూ వెనకకు వస్తున్న వేరుశెనగ మిషన్ వాహనం క్రింద పడి మృతిచెందాడన్నారు. వారి ఇంటి పక్కనే ఉన్న మిషన్ యజమాని దానిని ఇంటి వద్దకు తీసుకొని వచ్చే సమయంలో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

కంటైనర్ బోల్తా

ముదిగుబ్బ : మండలంలోని కదిరి రోడ్డు నాలుగవ కల్వర్ట్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కంటైనర్ వాహనం బోల్తా పడింది. వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఈ ప్రమాదంలో డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. అందులో ఉన్న కొన్ని కొత్త ఆటోలు మరమ్మతులకు గురయ్యాయి.

మున్సిపల్ కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని సుబ్బరాజ్ అపార్ట్‌మెంట్‌పై ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి గణేష్ కూడలి నందు సుబ్బరాజు అపార్ట్‌మెంట్ అక్రమంగా నిర్మించి అమ్మినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయగా విజిలెన్స్ అధికారులు సిఐ రామారావు, హెడ్ కానిస్టేబుల్ మారన్న, డిఇ యోగేష్ బాబు ఈ తనిఖీలు చేపట్టారు. నాలుగు అంతస్తుల అపార్ట్‌మెంట్‌కు సంబంధించి అనుమతులు తీసుకున్నారా లేదా అనే కోణంలో రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బ్యాంకులలో ఈ కేసుకు సంబంధించి తనిఖీలు నిర్వహించినట్లు వారు తెలిపారు.

వైసీపీ జెండా స్తంభం ధ్వంసం

రొద్దం : మండలంలోని ఏం కొత్తపల్లి గ్రామంలో గురువారం రాత్రి గుర్తుతెలియ వ్యక్తులు వైసిపి జెండా స్తంభాన్ని ధ్వంసం చేశారు. స్తంభం అడుగ భాగానికి కోసివేసి జెండాని కాల్చివేశారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు నడుమ ఘనంగా జరుపుకొన్నారు. అయితే రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు వైసిపి జెండా స్తంభాన్ని ధ్వంసం చేశారు ఉదయం పరిశీలించిన వైసిపి గ్రామ నాయకులు మండల నాయకులకు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడ పరిశీలించి కొంతమంది టిడిపి నాయకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారణ చేపట్టారు. వైసీపీ నాయకులు రాష్ట్ర స్వచ్చంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, ఎంపీపీ చంద్రశేఖర్, రవిశేఖర్ రెడ్డి, మారుతి రెడ్డి గ్రామానికి జెండా స్తంభం ధ్వంసం చేసిన స్థలాన్ని పరిశీలించారు.

ముక్కోటి ఏకాదశి సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థ పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పట్టణ సిఐ నారాయణ రెడ్డి తెలిపారు. వేమారెడ్డి సర్కిల్ మీదుగా –అనంతపురము, మదనపల్లి నుండి హిందూపురం, బెంగళూరు వెళ్లేందుకు కుటాగుళ్ళ మీదుగా లేదా మదనపల్లి రోడ్– దేవర చెరువు – కొత్త బైపాసు మీదుగా ట్రాఫిక్‌ను మళ్లించినట్లు చెప్పారు. హిందూపురం, బెంగళూరు వైపు నుండి కదిరి పట్టణంలోని వచ్చే భారీ వాహనాలకు ఆంక్షలు విధించినట్లు చెప్పారు. వేర్వేరు ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చిన భక్తుల సౌకర్యార్థము కదిరి పట్టణలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్, ఆర్అండ్‌బి బంగ్లా, నానా దర్గా గ్రౌండ్, అగ్రికల్చర్ యూనివర్సిటీ ఎదురుగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

గణిత శాస్త్రంతోనే శాస్త్ర సాంకేతిక అభివృద్ధి

కార్యక్రమంలో పాల్గొన్న పాంచజన్య శ్రీనివాసులు

ధర్మవరం శ్రీసాయిడిగ్రీ కళాశాలలో గణిత దినోత్సవం

ప్రజాశక్తి- హిందూపురం

శాస్త్ర సాంకేతికంలో జరుగుతున్న అభివృద్ధికి మూలం గణిత శాస్త్రమేనని సువర్ణ భారతీ విద్యాసంస్థల అధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపల్ నీలకంఠ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సువర్ణభారతి పాఠశాల, కళాశాలల్లో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన గణిత పాఠ్యాంశాల నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సువర్ణ భారతీ విద్యాసంస్థల అధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపల్ నీలకంఠ రెడ్డి, ఎఒ అనీల్‌తో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. పాంచజన్య పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతు ప్రతి విద్యార్థికి గణితజ్ఞానం తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ నందకుమార్, అకాడమిక్ అడ్మినిస్ట్రేటివ్‌లు స్మిత, నందిత, హెచ్‌ఎం గాయిత్రి, ఎఒ భాస్కర్ తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. అల్ అమీన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు రియాజ్, హెచ్‌ఎం న్యామతున్నీసా, బిట్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్, సప్తగిరి కళాశాలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, శివవంకర్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. అదే విధంగా వివిధ విద్యాసంస్థల్లో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మడకశిర : గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. మ ండల పరిధిలోని జిల్లెడు గుంట గ్రామంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భూతన్న, ఉపాధ్యాయులు సుధారాణి, ఇందిరమ్మ, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : రూరల్ మండల పరిధిలోని ఎరుకులవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో శ్రీనివాస రామానుజం జయంతిని శుక్రవారం నిర్వహించారు. గణిత ఉపాధ్యాయులు బాదుల్లా, ప్రసాద్ రావు, అంజలి, రేష్మ ఆధ్వర్యంలో రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత నమూనాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : క్రమశిక్షణతో కూడిన విద్య మంచి జీవితాన్ని ఇస్తుందనిశ్రీ సాయి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ చాంద్ బాషా, ప్రిన్సిపల్ ఫణి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.కళాశాలలో గణితంలో ప్రతిభ ఘనపరిచిన అత్యధికంగా మార్కులు పొందిన విద్యార్థులకు మెమెంటో లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకురాలు చంద్రిక, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : స్థానికశ్రీ జ్యోతిహైస్కూల్‌లో శ్రీరామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మిడతల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో పాఠశాల డైరెక్టర్ మిడతల ధర్మతేజ, నాగపెద్దిరాజు, రమేష్, రాజశేఖర్, కాటమయ్య, శంకరయ్య, ఆదెప్ప, లక్ష్మి, ధనలక్ష్మి, షబాన తదితరులు ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : స్థానిక వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. చిన్నారుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిట్టా. శివశంకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, గణిత ఉపాధ్యాయులు గంగాధర్, మనోహర్ రెడ్డి, రుక్సానా, రాజశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెనుకొండ : శ్రీనివాస రామానుజన్ జయంతిని ప్రగతి, గ్లోబలైన్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు మంజువాణి, డైరెక్టర్లు సాయిసృజన, సాయి శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కదిరి పట్టణంలో శ్రీ షిర్డి సాయి హైస్కూల్‌లో శుక్రవారం ఘనంగా గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల మైదానంలో శ్రీనివాస రామానుజన్ పేరుతో విద్యార్థులందరు మానవహారంగా ఏర్పడి, గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ ను గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు రకరకాల చార్ట్‌లను ప్రదర్శించారు. అనంతరం కరస్పాండెంట్ పసుపులేటి సురేష్ కుమార్ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : స్థానిక ఎస్‌డిఆర్‌ఆర్ కాలేజ్, శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని శు క్రవారం నిర్వహించారుజ ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ రకాల గణిత ఆకృతులు, సూత్రాలకు సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు, అలాగే డిసెంబర్ 21 నిర్వహించిన చెకుముకి టాలెంట్ పరీక్షలో మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన పాఠశాల విద్యార్థులు ప్రణయ్, జూనైర్‌ను సత్కరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దివాకర్, షఫీవుల్లా, దివాన్, శివయ్య, ఎస్‌డిఆర్‌ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రకాష్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘ వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం తన చాంబర్‌లో ఉద్యోగ, కార్మిక సంఘ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ జేఏసీ అధ్యక్షులు బండి ఆనంద్ రాజు, ప్రధాన కార్యదర్శి మనోహర్, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర సమన్వయకర్త సిరాల చంద్ర, అధ్యక్షులు జేపీ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరినాథ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు కవితా రెడ్డి, ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవా పురస్కారాల ప్రదానం

ప్రజాశక్తి - పెనుకొండ

పట్టణంలోని బాబయ్య స్వామి దర్గా 751 వ ఉరుసు సందర్భంగా అనంత సాహిత్య అకాడమీ అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా, ఆలిండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సామాజిక సేవా పురస్కారాలను ప్రదానం చేశారు. స్థానిక సందల్ మహల్‌లో దర్గా వంశపారంపర్య పీఠాధిపతి తాజ్ బాబా, డీఎస్పీ హుస్సేన్ పీరా చేతుల మీదుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 50 మంది సామాజిక సేవకులు, రక్తదాతలకు పెనుకొండ దర్గా సామాజిక సేవా పురస్కారాలు ప్రదానం చేశారు. పెనుకొండ మిట్టాంజనేయ స్వామి డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షులు కె.శ్రీనివాసులు, పెనుకొండ ఎంక్యూఎ గ్లోబల్ ట్రస్ట్ ఛైర్మెన్ జి.కలీముల్లా, బ్రహ్మకుమారి డాక్టర్ హేమలత, పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు, మాణిక్యం ఇసాక్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్, మడకశిర దళిత హక్కుల పోరాట సమితి హనుమంతు తదితరులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాబిలి చాంద్ బాషా,ఉమర్ ఫారూక్ ఖాన్,రవిశంకర్ గురూజీ, మాజీ సర్పంచి శ్రీనివాసులు, హేమలత తదితరులు ప్రసంగించారు.

వైసిపికి ఓటమి భయం : బికె

ప్రజాశక్తి -పెనుకొండ

వైసిపికి ఓటమి భయం పట్టుకుందని టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్ర తర్వాత వైసిపికి ఓటమి భయం పట్టుకుందని అన్నారు. జగన్ రెడ్డి అహంకారానికి ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మునిమడుగు చిన్న వెంకట రాముడు, గుట్టూరు నాగరాజు, ఆదిశేషు, రామచంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయంలో కనిపించని సిబ్బంది

ప్రజాశక్తి రొద్దం

మండలంలోని రొద్దం – 3 సచివాలయంలో సిబ్బంది లేక వెలవెలబోయింది. స్పందన సమయంలో సచివాలయ సిబ్బంది లేక పూర్తిగా ఖాళీగా ఉంది. ఒక్క ఆశా వర్కర్ తప్ప మిగిలిన వారు లేరు. ఎఎన్‌ఎం ఇప్పుడే పేషెంట్ వస్తే ఆసుపత్రికి వెళ్లారని ఆమె తెలిపారు. డ్యూటీలో ఉన్న ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగి మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు సచివాలయంలో ఉండాలి.మధ్యాహ్నం 3 గంటల వరకే ఫీల్డ్‌కు పరిమితం అవ్వాలి. 3 గంటల నుంచి సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలి. సచివాలయంలో ఎవరూ లేకపోవటంతో పంచాయతీ కార్యదర్శి జనార్ధన్‌కు ఫోన్ చేయగా ఆయన ఫోన్ తీయలేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో సచివాలయ సిబ్బంది ఏదో ఒక సాకుతో సచివాలయానికి రాకుండా కాలక్షేపం చేస్తూ వీధులకు డుమ్మా కొడుతున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ఇలాంటి వారిపై ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల కోరుతున్నారు.


సచివాలయంలో సిబ్బంది లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పేర్కొన్నారు. కదిరి రూరల్ మండలం యర్రదొడ్డి గ్రామ సచివాలయం నందు నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్, మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే సిద్దారెడ్డి ప్రారంభించారు. అలాగే రూరల్ మండలం కదిరి అనంతపురం మెయిన్ రోడ్డు నుండి ఎర్రదొడ్డి తండా వరకు రూ. 70 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డు ను కదిరి శాసనసభ్యులు సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజనప్ప, ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికె ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, తదితరులు

మన ఆరోగ్యం మన చేతుల్లోనే...

బత్తలపల్లి : తీసుకుంటున్న ఆహారమే మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని ఇండియన్ అకాడమీ పీడియాట్రిక్ అధ్యక్షుడు కె.కేశవులు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు న్యూట్రిషన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ నాయక్, ఆర్డీటీ చిన్నపిల్లల ఆసుపత్రి బాధ్యులు డాక్టర్.దశరథ్, సోషల్ వర్కర్ లక్ష్మణ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పివి.రావు సేవలు మరువలేనివి

కొత్తచెరువు : దళితుల ఐక్యత కోసం మాల మహానాడు వ్యవస్థాపకుడు పివి రావు, చేసిన సేవలు మరువలేనివని మాల మహానాడు నాయకుడు రామాంజనేయులు అన్నారు. పివి రావు వర్ధంతి వేడుకలను ఎస్సీ కాలనీలోని ఆర్డీటీ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, చెన్నరాయుడు, నాగలక్ష్మి, మునిలక్ష్మి, శ్రావణి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘ వ్యాప్తంగా పారిశుధ్యం మెరుగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలనిమున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ శానిటేషన్ సెక్రేటరీలను, మేస్త్రీలను ఆదేశించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పారిశుధ్య చర్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ వెంకటరమణ, ఎఇ జనార్ధన్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.